ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 16.03.2025 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. తమిళనాడులో రెండు ప్రధాన ఎలక్ట్రానిక్స్ ఉత్పాదక క్లస్టర్ లను అభివృద్ధి చేస్తున్నట్లు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలియజేశారు.

2. భారత్ 2028 నాటికి జర్మనీని అధిగమించి ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని అంతర్జాతీయ ఆర్థిక సేవల సంస్థ - మోర్గాన్ స్టాన్లీ తెలిపింది.

3. విదర్భ, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, ఉత్తర తెలంగాణ, పశ్చిమ బెంగాల్, సౌరాష్ట్ర, కచ్‌లలో రానున్న రెండు రోజుల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ పేర్కొంది.

4. ముంబైలోని బ్రబౌర్న్ స్టేడియంలో నిన్న జరిగిన మహిళల ప్రీమియర్ లీగ్ క్రికెట్ లో, ముంబై ఇండియన్స్ - ఢిల్లీ క్యాపిటల్స్ ను ఓడించి వరుసగా రెండోసారి టైటిల్ ను గెలుచుకుంది.

**VAISHNAW – TN**

తమిళనాడులో రెండు ప్రధాన ఎలక్ట్రానిక్స్ ఉత్పాదక క్లస్టర్ లను అభివృద్ధి చేస్తున్నట్లు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలియజేశారు. 1,112 కోట్ల రూపాయల పెట్టుబడితో ఈ క్లస్టర్లను పిళ్లై పాక్కం , మనల్లూరులో ఏర్పాటు చేస్తారు. చెన్నైలో నిన్న

జెట్‌వర్క్ ఎలక్ట్రానిక్స్ కొత్త తయారీ కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ మంత్రి... గ్లోబల్ ఎలక్ట్రానిక్స్ సిస్టమ్ డిజైన్ - మాన్యుఫ్యాక్చరింగ్ ESDM రంగంలో మన దేశాన్ని బలోపేతం చేయడం దీని ముఖ్య ఉద్దేశ్యం. 6 వేల కోట్ల రూపాయలకు పైగా రైల్వే బడ్జెట్ లో భాగంగా తమిళనాడు ప్రధాన కేంద్రంగా ఎలక్ట్రానిక్స్ తయారీని ఏర్పాటు చేస్తామని మంత్రి చెప్పారు. భారతదేశ ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం వేగంగా అభివృద్ధి చెందుతోందని వైష్ణవ్ అన్నారు.

**S/B ... VAISHNAV**

**NSD**

## INDIA - MORGAN STANLEY

2028 నాటికి భారత్ , జర్మనీని అధిగమించి ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని అంతర్జాతీయ ఆర్థిక సేవల సంస్థ - మోర్గాన్ స్టాన్లీ తెలిపింది. 2023లో భారత ఆర్థిక వ్యవస్థ విలువ 3.5 ట్రిలియన్ డాలర్లు కాగా , 2026 నాటికి 4.7 ట్రిలియన్ డాలర్లకు పెరుగుతుందని ఆ సంస్థ అంచనా వేసింది. 2028లో జర్మనీని వెనక్కి నెట్టి భారత్ , దాని ఆర్థిక వ్యవస్థ 5.7 ట్రిలియన్ డాలర్లకు విస్తరిస్తుందని మోర్గాన్ స్టాన్లీ పేర్కొంది. స్థిరమైన స్థూల ఆర్థిక విధానాలు, మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన భారత్ ప్రపంచంలో అత్యంత డిమాండ్ ఉన్న వినియోగదారుల మార్కెట్‌గా ఉద్భవించిందని మోర్గాన్ స్టాన్లీ ఒక నివేదికలో తెలిపింది. ఈ పురోగతి యాదృచ్ఛికంగా జరిగింది కాదని , అనేక సంవత్సరాల దార్శనిక నాయకత్వం, సాహసోపేతమైన ఆర్థిక సంస్కరణల ఫలితమని బీజేపీ పేర్కొంది. నరేంద్రమోదీ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పుడు అభివృద్ధి పరివర్తన కోసం స్పష్టమైన దిశా నిర్దేషం చేశారని బీజేపీ సామాజిక మాధ్యమ పోస్ట్ లో తెలిపింది.

**NSD**

## PM PODCAST

ఈరోజు ప్రసారం కానున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆడియో వీడియో ప్రసంగాల సంకలనం పోడ్ కాస్ట్ ఇంటర్వ్యూపై ప్రజలు తమ అభిప్రాయాలు వ్యక్తం చేయాలని ప్రధానమంత్రి కోరారు.

తనను ఇంటర్వ్యూ చేసిన - లెక్స్ ఫ్రిడ్‌మాన్ పోడ్‌క్యాస్ట్ లో తమ మధ్య ఆసక్తికరమైన సంభాషణ జరిగిందని మోదీ సామాజిక మాధ్యమ పోస్ట్ లో పేర్కొన్నారు. ఈ ఇంటర్వ్యూలో నరేంద్రమోదీ బాల్యం , హిమాలయాల్లో గడిపిన కాలం , ప్రజా జీవితంలో ప్రయాణంతో సహా విభిన్న అంశాలు ఉన్నాయి. తాను ప్రధానమంత్రి నరేంద్రమోదీతో 3 గంటల పాటు జరిపిన సంభాషణలో అనేక విషయాలు తెలుసుకున్నానని ఫ్రిడ్‌మాన్ చెప్పారు. ఇది తన జీవితంలో అత్యంత ఆసక్తికర, ప్రభావవంతమైన ఇంటర్వ్యూలో ఒకటని ఆయన అన్నారు.

**NSD**

**////BREAK////**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని తాజావార్తల కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం ఎక్స్ హ్యాండిల్ @ Air news _hyd ను ఫాలో అవ్వండి. AIR NEWS HYDERABAD యూట్యూబ్ ఛానల్ ను సబ్‌స్క్రైబ్ చేయండి.

## IMD HEATWAVE

ఒడిశాలోని కొన్ని ప్రాంతాల్లో ఈరోజు వడగాల్పులు వీస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. విదర్భ, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, ఉత్తర తెలంగాణ, గంగా నది పశ్చిమ బెంగాల్, సౌరాష్ట్ర, కచ్‌లలో రానున్న రెండు రోజుల్లో వేడి గాలులు వీచే అవకాశం ఉందని ఆ శాఖ పేర్కొంది. IMD సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ సోమ సేన్ రాయ్ మీడియాతో మాట్లాడుతూ... ఒడిశాలో ఈరోజు వరకు తీవ్రమైన వేడి పరిస్థితులు నెలకొనడంతో అక్కడ రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు , జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ లో రాబోయే రెండు రోజుల పాటు ఎల్లో అలర్ట్ జారీ చేసినట్లు చెప్పారు.

[బైట్ సోమా సేన్-]

కోస్తా ఆంధ్ర ప్రదేశ్ , యానాం, కేరళ, మాహే లో అక్కడక్కడా ఈరోజు వేడి , తేమతో కూడిన పరిస్థితులు ఉంటాయని వాతావరణ శాఖ తెలిపింది. ఉత్తరాఖండ్‌లో ఈరోజు , అరుణాచల్ ప్రదేశ్‌లో రాబోయే రెండు రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని IMD అంచనా వేసింది. రానున్న రెండు రోజుల్లో అస్సాం , మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపురలలో

ఉరుములు,   మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని కూడా వాతావరణ శాఖ హెచ్చరించింది.

NSD

## PADMA AWARDS

వచ్చే ఏడాది గణతంత్ర దినోత్సవ సందర్భంలో ప్రకటించే పద్మ పురస్కారాల కు నామినేషన్లు స్వీకరించే ప్రక్రియ  నిన్నటి నుంచి ప్రారంభమైంది.  జూలై 31 వరకు పద్మ పురస్కారాల కోసం నామినేషన్లు పంపవచ్చు. రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్ లో ఆన్లైన్ ద్వారా ఈ పురస్కారాలకు సిఫారసులు చేయవలసి ఉంటుంది. దేశ అత్యున్నత పౌర పురస్కారాల్లో పద్మ విభూషణ్ , పద్మభూషణ్, పద్మశ్రీ ఉన్నాయి. కళలు , సాహిత్యం,విద్య, క్రీడలు, వైద్యం, సామాజిక సేవ, వైజ్ఞానిక రంగం, ఇంజనీరింగ్ ప్రజా వ్యవహారాలు , వర్తక వాణిజ్యాలు, పరిశ్రమలు మొదలైన రంగాల్లో అసాధారణ విజయాలు సాధించిన వారికి ఈ పురస్కారాలు బహుకరిస్తారు.

**NSD**

## CRICKET – WPL

ముంబైలోని బ్రబౌర్న్ స్టేడియంలో నిన్న జరిగిన మహిళల ప్రీమియర్ లీగ్ క్రికెట్ లో , ముంబై ఇండియన్స్ - ఢిల్లీ క్యాపిటల్స్   ను  ఓడించి వరుసగా రెండోసారి టైటిల్ ను గెలుచుకుంది.
 ముంబై ఇండియన్స్ 7 వికెట్ల నష్టానికి  149 పరుగులు చేసింది.  ప్రతిగా ఢిల్లీ క్యాపిటల్స్  9 వికెట్ల నష్టానికి 141 పరుగుల  మాత్రమే చేయగలిగింది. హర్మన్‌ప్రీత్ కౌర్ కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది. నాట్ స్కివర్ ఈ సీజన్‌లో   523 పరుగులు చేసి ఆరెంజ్ క్యాప్ అవార్డ్ ను గెలుచుకోగా , అమేలియా కెర్ర్   18 వికెట్లతో పర్పుల్ క్యాప్ గెలుచుకుంది. అమన్‌జోత్ కౌర్ ఎమర్జింగ్ ప్లేయర్ ఆఫ్ ది సీజన్ అవార్డును గెలుచుకుంది.

**NSD**

**MANDAVIYA FIT INDIA CARNIVAL:**

ఫిట్ ఇండియా కార్నివాల్ ను కేంద్ర   యువజన వ్యవహారాలు , క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ ఈరోజు  న్యూఢిల్లీలోని JLN స్టేడియంలో ప్రారంభిస్తారు. మూడు రోజుల

పాటు జరిగే ఈ కార్యక్రమంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం , అందుకు తగిన జీవన శైలిని అనుసరించడం, స్థూలకాయ రహిత ప్రక్రియను పాటించడం వంటి అంశాలపై కార్యక్రమాలుంటాయి. ఆరోగ్యానికి దోహదం చేసే స్కిప్పింగ్ , సైక్లింగ్, క్రికెట్ బౌలింగ్ వంటి కార్యకలాపాలను ప్రోత్సహించే విధంగా ఈ అంశాలు ఉంటాయి. యువజన వ్యవహారాలు , క్రీడల శాఖ సహాయమంత్రి రక్షా కాడ్సే , బాలీవుడ్ నటుడు ఆయూష్మాన్ ఖురానా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈనెల 20 నుంచి దేశ రాజధానిలో జరిగే ఖేలో ఇండియా పారా గేమ్స్ లోగోను, ప్రార్ధనా గీతాన్ని కూడా ఈ సందర్భంగా ఆవిష్కరిస్తారు.

**NSD**

**ఎండ్**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి 12 గంటల 30 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

**SHUKLA MP-I 16.03.2025**

**VAISHNAW - TN**

Union Minister for Electronics & IT Ashwini Vaishnaw has announced the development of two major Electronics Manufacturing Clusters in Tamil Nadu. These clusters, with an investment of 1,112 crore rupees, will be established at Pillai Pakkam and Manallur. The initiative aims to strengthen India's position in the global Electronics System Design and Manufacturing (ESDM) sector. The announcement was made during the inauguration of Zetwerk Electronics' new manufacturing facility in Chennai yesterday. Mr Vaishnaw said that spread across 15 acres, this facility will play a key role in boosting Tamil Nadu's electronics manufacturing industry and supporting India's ambition of achieving a 500 billion ESDM market. The Union Minister also highlighted how Tamil Nadu has emerged as a major hub for electronics manufacturing, benefiting from increased government support and a railway budget exceeding 6,000 crore rupees. Mr Vaishnaw said, India's electronics manufacturing sector is growing rapidly. Thanks to the vision of Prime Minister Narendra Modi, we are positioning India as a global manufacturing hub. Tamil Nadu is a key beneficiary of this growth, he added.

**IANS/0450**

**SHUKLA MP-I 16.03.2025**

**INDIA - MORGAN STANLEY**

India will become the world’s third-largest economy by 2028, overtaking Germany, according to a report by global financial services firm Morgan Stanley. The report said, Indian economy, valued at 3.5 trillion dollars in 2023, is projected to expand to 4.7 trillion dollars by 2026. In 2028, India will overtake Germany as its economy will expand to 5.7 trillion, Morgan Stanley said. The report said, India has emerged as the world’s most sought-after consumer market and has gained share in global output, facilitated by stable macroeconomic policies and improved infrastructure. According to Morgan Stanley report, India's global economic ranking has improved significantly, moving from the 12th largest economy in 1990 to the 13th in 2000, and then rising to 9th in 2020 and 5th in 2023. It said, the contribution of India to global GDP is expected to increase from 3.5 percent to 4.5 percent by 2029. Morgan Stanley said, India is likely to gain share in global output in the coming decades driven by strong foundational factors, including robust population growth, a functioning democracy, macro stability influenced policy, better infrastructure, a rising entrepreneurial class and improving social outcomes. Bharatiya Janata Party has said that this extraordinary ascent is not by chance but the result of years of visionary leadership and bold economic reforms. In a social media post, BJP said, when Prime Minister Narendra Modi took charge, he set a course for transformation. The initiatives like ‘Make in India’ and ‘Digital India’ ignited a wave of industrial innovation, turning villages into manufacturing hubs and cities into thriving economic centres, the party said.

**IANS/0530**

**SHUKLA MP-I 16.03.2025**

**PM PODCAST**

Prime Minister Narendra Modi's has urged people to tune in to his podcast interview with Lex Fridman to be broadcast today. In a social media post, Mr Modi said he had a fascinating conversation with Mr Fridman, who hosts the Lex Fridman Podcast. The coversation covered diverse topics including Mr Modi's childhood, the years in the Himalayas

and the journey in public life. Mr Fridman said he had an epic 3-hour podcast conversation with Prime Minister Modi. In a social media post, the podcaster said it was one of the most powerful conversations of his life.

**CB/Suparna/0410**

**SHUKLA MP-I 16.03.2025**

**IMD HEATWAVE**

India Meteorological Department (IMD) has forecast heatwave to severe heatwave conditions at isolated places over Odisha today. According to IMD, heat wave conditions are likely to prevail over Vidarbha, Chhattisgarh, Jharkhand, north Telangana today and over Gangetic West Bengal, Saurashtra and Kutch during the next two days. Talking to media, senior IMD scientist Dr Soma Sen Roy said that a red alert has been issued for severe heatwave conditions in Odisha till today, while yellow alerts have been issued for Jharkhand and West Bengal for the next two days.

**[BYTE SOMA SEN- (https://x.com/ANI/status/1900824204255392023)]**

Met Department has also forecast hot and humid conditions at isolated places over Coastal Andhra Pradesh, Yanam, Kerala and Mahe today. IMD has also predicted heavy rainfall over Uttarakhand today and in Arunachal Pradesh over the next two-days. IMD said that thunderstorms with gusty winds and lightning are likely to prevail over Assam, Meghalaya, Nagaland, Manipur, Mizoram and Tripura over the next two days.

**BHANU/0617**

**SHUKLA MP-I 16.03.2025**

**PADMA AWARDS**

Nominations for the Padma Awards-2026 to be announced on the occasion of Republic Day next year have started. The last date for nominations for Padma Awards is 31st July. The nominations and recommendations for Padma Awards will only be received online on the Rashtriya Puraskar Portal. The Padma Awards - Padma Vibhushan, Padma Bhushan and Padma Shri, are amongst the highest civilian awards of the country. The Awards seek to recognize 'work of distinction' and is given for distinguished and exceptional achievements in all disciplines, such as Art, Literature and Education, Sports, Medicine, Social Work, Science and

Engineering, Public Affairs, Civil Service, and Trade and Industry. All persons without distinction of race, occupation, position or sex are eligible for these Awards. Government servants including those working with PSUs, except Doctors and Scientists, are not eligible for Padma Awards.
**CB/Suparna/0419**

**SHUKLA MP-II 16.03.2025**
**CRICKET - WPL**

In the Women's Premier League cricket summit clash, Mumbai Indians clinched their second title as Delhi Capitals choked for the third time in succession. In the summit clash played at the Brabourne Stadium in Mumbai, Harmanpreet Kaur's scintillating 44-ball 66 powered Mumbai Indians to a fighting 149 for the loss of 7 wickets. In reply, Delhi Capitals batters put undue pressure on themselves to finish at 141 for 9 despite late surge from Marizanne Kapp and teenager Niki Prasad. Harmanpreet Kaur was awarded player of the match for her knock. Nat Sciver-Brunt was chosen as the Most Valuable Player of the tournament. She also won the Orange Cap for her 523 runs this season. Amelia Kerr won the Purple Cap for her 18 wickets this season while Amanjot Kaur won the Emerging Player of the Season award. This match was a rematch of the inaugural WPL final in 2023, where Mumbai Indians emerged victorious by seven wickets.

**CB/MAYUR/NET/0345**
**SHULLA MP-I 16.03.2025**
**MANDAVIYA FIT INDIA CARNIVAL**

Union Youth Affairs and Sports Minister Dr. Mansukh Mandaviya will inaugurate the Fit India Carnival at JLN Stadium in New Delhi today. The three-day fitness and wellness festival aims to promote a healthy and active lifestyle, aligning with the Fit India Movement's vision of a fitter, healthier, and obesity-free nation. It will include a host of sports activities including rope skipping, stationary cycling, arm wrestling, cricket bowling among others. The inauguration will also be attended by Minister of State for Youth Affairs and Sports Raksha Khadse and Bollywood actor Ayushmann Khurana. During the event, the logo and anthem of the upcoming Khelo India Para Games will also be unveiled. The Khelo India Para Games will begin on the 20th of this month in the national capital.
**CB/BHANU/SUPARNA/0414**